# ఉద్యమకారుల సంక్షేమానికి కృషి

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



మన్సూరాబాద్ ఎస్‌కేగార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, అక్టోబర్ 28: మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఎంతో మంది ఉద్యమకారులకు సీఎం కేసీఆర్ ఎన్నో ఉన్నత పదవులు కట్టబెట్టి తగిన గౌరవం కల్పించారని ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మన్సూరాబాద్‌లోని ఎస్‌కేగార్డెన్‌లో శనివారం నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన ఉద్యమకారుల సమస్యలను ఇప్పటికే సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో మొదటి విడతలో 100 మందికి దళిత బంధు కింద రూ.10 లక్షలు మంజూరు కాగా అందులో 16 మంది ఉద్యమకారులకు దళితబంధును ఇవ్వడం జరిగిందని తెలిపారు. రెండో విడతలో వెయ్యిమందికి మంజూరు కాగా 120 మంది ఉద్యమకారులకు రైతుబంధు మంజూరు చేయించామని.. ఎన్నికల నోటిఫికేషన్ రావడం వలన అర్ధాంతరంగా రెండో విడత దళితబంధు నిలిచిపోయిందని తెలిపారు. ఉద్యమకారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని జీహెచ్ఎంసీ పరిధికి చెందిన ఎమ్మెల్యేలు సీఎం కేసీఆర్‌ను కోరడం జరిగిందని తెలిపారు. ఉద్యమకారులకు సీఎం కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నప్పటికీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడం వలన ముందడుగు వేయలేక పోయామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమకారుల పాత్ర ఎంతో కీలకమైందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలోను ఉద్యమకారులను తమ వంతు సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఉద్యమకారుల సహకారం వలనే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా చేరగలుగుతున్నాయని తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఉద్యమనేత కాచం సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్‌సన్, ప్రధానకార్యదర్శి పిండిగ వెంకన్న, నాయకులు కుంట్లూరు వెంకటేశ్‌గౌడ్, వీరమల్ల రాంనర్సింహ గౌడ్, ఎర్రోజు శ్రీనివాస్, విజయానంద్, మహేందర్, మియాపురం రమేశ్, సుర్వి రాజుగౌడ్, సతీశ్‌యాదవ్, బీరెల్లి వెంకట్ రెడ్డి, యుగంధర్‌శర్మ, రుద్రాల స్వామి, డబ్బికార్ మధు, ఆడాల యాదయ్య, మల్లెపాక యాదగిరి, శ్యామ్‌యాదవ్, నీళ్ల నర్సింగ్ గౌడ్, నీళ్ల లింగస్వామి గౌడ్, సల్వాచారి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎల్బీ నగర్‌కు మంత్రి కేటీఆర్

ఎల్బీనగర్, అక్టోబర్ 28: ఎల్బీనగర్ నియోజకవర్గం బూత్ కమిటీ కోఆర్డినేటర్లు, బూత్ కమిటీ సభ్యుల సమావేశం హస్తినాపురంలోని జీఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గం స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించి ఎన్నికల దిశానిర్దేశం చేసేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరవుతున్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు జరిగే ఈ సమావేశానికి ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు, పలు విభాగాల చైర్మన్లు, ధర్మకర్తలు, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు, డివిజన్ల అధ్యక్షులు, మహిళా విభాగం, పార్టీ అనుబంధ కమిటీల నాయకులు, సానుభూతిపరులందరూ హాజరుకావాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది.



ఎల్బీనగర్ నియోజకవర్గం బూత్ లెవల్ అధికారులు, సిబ్బంది సమావేశంలో మాట్లాడుతున్న ఎల్బీనగర్ రిటర్నింగ్ అధికారి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ

## పారదర్శకంగా విధులు నిర్వహించాలి

- ఎల్బీనగర్ రిటర్నింగ్ అధికారి పంకజ

ఎల్బీనగర్, అక్టోబర్ 28: ఎల్బీనగర్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల విధులను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని ఎల్బీనగర్ రిటర్నింగ్ అధికారి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ సూచించారు. సరూర్‌నగర్ జ్యోతి క్లబ్‌లో ఎల్బీనగర్ నియోజకవర్గంలోని బూత్ లెవల్ సూపర్‌వైజర్ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల విధులను అన్ని జాగ్రత్తలతో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలన్నారు. ఎన్నికల్లో సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ దశరథ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా టైలరింగ్, కరాటే శిక్షణ

ఎల్బీనగర్, అక్టోబర్ 28: చైతన్యపురి డివిజన్ భవానీనగర్‌లో భవాని మహిళా మండలి ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్, కరాటే శిక్షణా తరగతులను నవంబర్ 1వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు మహిళా మండలి అధ్యక్షురాలు శేషుకుమారి ఒక ప్రటకనలో తెలిపారు. మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇవ్వడంతో పాటు ఆత్మరక్షణ కోసం కరాటేలోనూ భవానీనగర్ మహిళా మండలి భవనంలో ఉచితంగా శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 9391318407లో సంప్రదించాలని కోరారు.

## 30న ఉమ్మడి జిల్లా సబ్ జూనియర్ ఖోఖో సెలక్షన్స్

హయత్‌నగర్, అక్టోబర్ 28: ఈనెల 30న సరూర్‌నగర్ స్టేడియంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సబ్ జూనియర్ ఖోఖో సెలక్షన్స్ ఎంపిక జరుగుతున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి తోట జయప్రకాశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 15 నుంచి 17 వరకు జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో చింపియన్‌షిప్‌నకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా క్రీడాకారులను ఎంపిక చేయనున్నామని పేర్కొన్నారు. క్రీడాకారుల వయస్సు 2023 డిసెంబర్ 17 నాటికి బాలురు, బాలికలు 14 ఏండ్లలోపు వారై ఉండాలని, క్రీడాకారుల ఇండెక్స్ ఎత్తు, బరువు, వయస్సు కలుపుకొని 215 పాయింట్స్ మించకూడదని తెలిపారు. ఆధార్ కార్డు ఒరిజినల్, స్కూల్ బోనఫైడ్ వెంట తీసుకురావాలన్నారు. పూర్తి వివరాల కోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట జయప్రకాశ్, వైస్ ప్రెసిడెంట్ రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శి ముత్యాల మహేందర్, 94921 15977, 90300 75551లో సంప్రదించాలని కోరారు.

## హనుమాన్ ఆలయం మూసివేత



చంపాపేట, అక్టోబర్ 28: చంద్రగ్రహణం సందర్భంగా కర్మన్‌ఘాట్‌లోని ధ్యానాంజనేయ స్వామి ఆలయాన్ని శనివారం ఉదయం అర్చకులు మూసివేశారు. అదే విధంగా సాయిరాం కాలనీలోని కోదండ రామాలయ ద్వారాలను ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి సమక్షంలో ఆలయాన్ని స్వచ్ఛందంగా మూసివేశారు. తిరిగి ఆదివారం ఉదయం సంప్రోక్షణ చేసిన అనంతరం ఆలయాన్ని తెరుస్తామని తెలిపారు.

## కార్మికుల మద్దతు బీఎల్ఆర్‌కే..

కాప్రా, అక్టోబర్ 28 : అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య అన్నారు. నవంబర్ 5న బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో మల్లాపూర్‌లో జరిగే కార్మికుల ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేద్దామని ఆయన పిలుపు ఇచ్చారు. శనివారం కాప్రా సైనిక్‌పురిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పలు కార్మిక సంఘాల నేతలు పాల్గొని బీఎల్ఆర్‌కు మద్దతు ప్రకటించారు.

## ఎల్బీ నగర్ గడ్డపై.. గులాబీ జెండా ఎగరేస్తాం





గడ్డిఅన్నారం డివిజన్‌లోని వివేకానందనగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ భవానీ ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు

ఎల్బీనగర్, అక్టోబర్ 28: ఎల్బీనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తామని.. బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవానీ ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్ తెలిపారు. శనివారం గడ్డిఅన్నారం డివిజన్‌లోని వివేకానందనగర్‌లో ఇంటింటి ప్రచారానికి గులాబీదళం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజల కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి గడ్డిఅన్నారం డివిజన్‌లో మెజార్టీని అందిస్తామన్నారు. ప్రతి కాలనీ సమస్యలు తెలియడంతో పాటు వాటి పరిష్కారానికి మార్గాలు కనుగొని ముంపు సమస్యల నుంచి తప్పించిన నాయకుడు బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌రెడ్డి అని అన్నారు. వలస నాయకులతో సమస్యలు కొని తెచ్చుకోకుండా నిత్యం మన మధ్యలో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జి.రమేశ్ ముదిరాజ్, కందికంటి ప్రేంనాథ్ గౌడ్, కోఆర్డినేటర్ శ్రీధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు బాలా గౌడ్, గండి సన్నీయాదవ్, రమణారెడ్డి, రవీందర్‌రెడ్డి, ప్రదీప్ గౌడ్, విక్కి గౌడ్, నాగిరెడ్డి, సుందర్, మల్లికారెడ్డి, శైలజ, వాణి, నాగమణి, రజిత, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్ఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం..



రామంతాపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన యువకులు

కాప్రా, అక్టోబర్ 28: ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా శనివారం కాప్రా డివిజన్ నిర్మలానగర్, కందిగూడ, వలువర్‌నగర్ కాలనీల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బృందాలుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలను పంపిణీ చేసి, బీఆర్ఎస్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. మహిళా కార్యకర్తలు గృహిణులను పలుకరిస్తూ వారికి బొట్టుపెట్టి కరపత్రాలను అందజేసి.. లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు పాల్గొన్నారు.

**IN THE COURT OF HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE :RANGA REDDY DISTRICT: AT: L.B.NAGAR.**
**S.O.P.No. 26 OF 2023**
**BETWEEN:**
**ANREDDY RADHESH REDDY,** S/o. Late Satyanarayan Reddy, Aged about 24 years, Occ: Business, R/o: H.No.1-19, Dubbacherla Village, Maheshwaram Mandal, R.R. District
...PETITIONER
**AND**
**1. NJ WEALTH Mutual Funds, O/o: Plot No.48, H.No.8-1-3148, New Padma Nagar Colony, Saroornagar Mandal, Karmanghat, R.R District.**
**2. All Concerned**
**...RESPONDENTS.**
To,
All Concerned,
Take notice that the above named Petitioner has instituted the above Original Petition, under Section 372 of Indian Succession Act, seeking relief for Issue of Succession Certificate in the name of the Petitioner, to operate, withdraw the Amount of Rs.10,19,977.02/- in Mutual Funds of 1. Axis Flexi Cap Fund, 2. DSP Small Cap Fund, 3. HDFC Mid Cap Opportunities Fund and 4. Axis FlexiCap Fund.
If any person or persons, have any objections for granting such relief may appear before the above court on 16.11.2023, at 10-30 AM, personally or with a duly instructed counsel without fail, if no objections are received on the said date, the matter will be decided on merits.
(By Order of Hon'ble Court)
Sd/- **SUNKIREDDY SRINIVAS REDDY,**
Advocate,
16-11-20/13/4 A&B, 5th Floor,
R.R.Complex, Saleem Nagar Colony,
Malakpet, Hyderabad.
**M.No.9346337282.**